
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రికలో పనిచేయడానికి
ఆసక్తి కలవారికి ఆహ్వానము.
వివరాలకు సంప్రదించండి : 7780470374
మహబూబాబాద్ జిల్లాలో ఖాళీలు :
కొత్తగూడ గార్ల / కురవి దంతాలపల్లి పెద్దవంగర
గంగారం బయ్యారం చిన్నగూడూరు నెల్లికుదురు
కేసముద్రం మరిపెడ నర్సింహులపేట ఇనుగుర్తి

PRABHATA GAMANAM
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
గురువారం 26, ఫిబ్రవరి 2026 | సంపుటి :01 | సంచిక :6 | పేజీలు :4



- గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపుల నిర్వహణ
- బార్లను తలపిస్తున్న కిరాణా దుకాణాలు
- 24 గంటలు అందుబాటులో..
- అధిక రేట్లకు విక్రయాలు..
- బహిరంగంగానే మద్యం తరలింపు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు
- మద్యం మత్తులో యువత, నిరుపేదలు
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితుల వేడుకోలు

# 'బెల్ట్' జోరు..

2

పల్లెల్లో బెల్ట్ షాపుల దందా మూడు ఫుల్ బాటిల్లు ఆరు క్వార్టర్ లుగా జోరుగా సాగుతుంది.కేసముద్రం మండలంలో 29 గ్రామపంచాయితీలలో మద్యం ఏరులై పారుతుంది. తాగినోడే తాళ్ల పన్ను కట్టాలన్న రీతిగా గ్రామాలలోని బెల్టు షాపుల పరిస్థితి మారింది.బెల్ట్ షాపుల హోరు తగ్గేదేలే హుషారు అంటూ బరితెగిస్తున్నారు.రోజు రోజుకు గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. నియంత్రించడంలో ఆబ్కారి శాఖ పూర్తిగా విఫలమైంది. అధికారుల మొద్దు నిద్ర కారణంగా కిరాణా షాపుల పేరుతో 24 గంటలపాటు మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. వైన్ షాపులో యజమానుల ప్రోత్సాహం అధికారులకు అందుతున్న నెల మామూలుతోనే బెల్టు షాపుల దందా అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కల్తీ మద్యం అధిక ధరల దోపిడీతో పాటు యువత మృత్యువాత పడటం, మహిళలపై వేధింపులు వంటి సామాజిక సమస్యలకు దారితీస్తున్న ఈ బెల్ట్ షాపులపై ప్రభుత్వం తక్షణమే ఉక్కు పాదం మోపాలని స్థానిక మండల ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్టు షాపులు ఏర్పాటు చేస్తూ మద్యం మాఫియా రెచ్చిపోతుంది. వైన్ షాపులకు అనుబంధంగా 100కు పైగా బెల్టు షాపులు నడుస్తున్న నియంత్రణ కరువైంది. నివాస గృహాలు, కిరాణా షాపులని బెల్టు షాపులుగా మార్చేసి 24 గంటలు మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. మద్యం సిండికేట్లు అదనపు లాభాల కోసం వీటిని యథేచ్ఛగా నడుపుతున్నారు.ఎమ్మార్పీ ధరల కంటే 30 రూపాయల నుంచి 50 రూపాయల వరకు వసూలు చేస్తూ నిర్వాహకులు లాభాలు దండుకుంటున్నారు...

— ప్రభాత గమనం, కేసముద్రం

## తొలి రోజే గందరగోళం

- మొరాయించిన ఈ-నామ్ 2.0 సర్వర్లు
- రాష్ట్రవ్యాప్తంగా నిలిచిన మిర్చి కొనుగోళ్లు
- రైతు నమోదు ప్రక్రియ కఠినతరంతో అన్నదాతల్లో అయోమయం
- గేట్ ఎంట్రీ కోసం గంటల తరబడి క్యూలైన్లో..
- ఆగ్రహంతో ఊగిపోయిన మిర్చి రైతులు
- కేసముద్రం మార్కెట్ లో మాన్యువల్ విధానానికి మళ్లింపు

4



## రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

- మొదట 60 తహసీల్దారు కార్యాలయాలు..
- ఐదు ఆర్డీవో భవనాల నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

4




## అన్నయ్యా.. లొంగిపో..

- మావోయిస్ట్ అగ్రనేత గణపతికి సోదరుడు రామచంద్రరావు విజ్ఞప్తి
- జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపు
- ఆయనపై ఉన్న కేసులన్నీ ఎత్తివేయాలని ప్రభుత్వానికి వేడుకోలు

4



గురువారం
26.02.2026
www.prabhatagamanam.com

PRABHATA GAMANAM
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక



# పల్లెల్లో 'బెల్ట్' జోరు..

**కేసముద్రం ఫిబ్రవరి 25(ప్రభాత గమనం):**

పల్లెల్లో బెల్ట్ షాపుల దందా మూడు ఫుల్ బాటిల్లు ఆరు క్వార్టర్ లుగా జోరుగా సాగుతుంది.కేసముద్రం మండలంలో 29 గ్రామపంచాయితీలలో మద్యం ఏరులై పారుతుంది. తాగినోడే తాళ్ల పన్ను కట్టాలన్న రీతిగా గ్రామాలలోని బెల్టు షాపుల పరిస్థితి మారింది.బెల్ట్ షాపుల హోరు తగ్గేదేలే హుషారు అంటూ బెరితెగిస్తు న్నారు.రోజు రోజుకు గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. నియంత్రించడంలో ఆబ్కారి శాఖ పూర్తిగా విఫలమైంది. అధికారుల మొద్దు నిద్ర కారణంగా కిరాణా షాపుల పేరుతో 24 గంటలపాటు మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. వైన్ షాపులో యజమానుల ప్రోత్సాహం అధికారులకు అందుతున్న నెల మామూలుతోనే బెల్టు షాపుల దందా అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. కల్తీ మద్యం అధిక ధరల దోపిడీతో పాటు యువత మృత్యువాత పడటం, మహిళలపై వేధింపులు వంటి సామాజిక సమస్యలకు దారితీస్తున్న ఈ బెల్ట్ షాపులపై ప్రభుత్వం తక్షణమే ఉక్కు పాదం మోపాలని స్థానిక మండల ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్టు షాపులు ఏర్పాటు చేస్తూ మద్యం మాఫియా రెచ్చిపోతుంది. వైన్ షాపులకు అనుబంధంగా 100కు పైగా బెల్టు షాపులు నడుస్తున్న నియంత్రణ కరువైంది. నివాస గృహాలు, కిరాణా షాపులని బెల్టు షాపులుగా మార్చేసి 24 గంటలు మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. మద్యం సిండికేట్లు అదనపు లాభాల కోసం వీటిని యథేచ్ఛగా నడుపుతు న్నారు.ఎమ్మార్పీ ధరల కంటే 30 రూపాయల నుంచి 50 రూపాయల వరకు వసూలు చేస్తూ నిర్వాహకులు లాభాలు దండుకుంటున్నారు...

**- మామూళ్ల మత్తులో ఆబ్కారీ శాఖ..**

ఆబ్కారీ శాఖ అధికారులు కేవలం నామమాత్రంగా దాడులు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. బెల్ట్ షాపుల నుంచి నెలవారీగా మామూలు అందుతున్న కార ణంగానే అధికారులు కళ్ళు మూసుకొని జోగుతున్నారని ప్రచారం బహిరంగంగా జరుగుతుంది. అడ్డు అదుపు లేకుండా కల్తీ మద్యం సరఫరా అవుతున్న, ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. గ్రామాల్లో ఉదయం ఏడు గంటలకు అమ్మకాలు మొదలు పెడుతుండటంతో పేద కూలీలు సంపాదించిన డబ్బును మద్యానికి ఖర్చు చేసి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు.యువత మద్యం మత్తులో అతివేగంగా వాహనాలు నడుపుతూ మృత్యువాత పడుతున్న సంఘట నలు అనేకంగా ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఆబ్కారి శాఖ అధికారులు స్పందించి బెల్టు షాపులను నియంత్రిం చాలని మండల ప్రజలు మహిళలు కోరుతున్నారు.

**- అధికారుల కనుసన్నల్లోనే...**

ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే మద్యం దందా జరుగు తుందని ఆరోపణలు వస్తున్నాయి.మండల వ్యాప్తంగా ఎన్నో బెల్ట్ షాపులు వెలిసిన ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నెల నెల మామూలు తీసుకుంటూ అన్ని తెలిసి చర్యలు తీసుకో వడం లేదని ప్రచారం జరుగుతున్నది. మరోవైపు మద్యం యజమానులు బెల్టుషాపు నిర్వాహకులు అధికారుల మధ్య ఒప్పందాలతోనే ఈ దందా సాగుతున్నట్లు తెలుస్తుంది. అధికారులు స్పందించి బెల్టు దందాను అడ్డు కోవాలని కోరుతున్నారు.

## బెల్టు షాపులను అరికట్టాలి

**ప్రవీణ్, కేసముద్రం స్టేషన్**



మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్ట్ షాపులు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. మద్యానికి బానిసై అఘాత్యాలకు ఒడిగడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్టు షాపులను అరికట్టాలి.

## బెల్ట్ షాపులను లేకుండా చేయాలి

**రేణుక, ఉప్పరపల్లి వాసి**

మా గ్రామంలో విచ్చల విడిగా బెల్టుషాపులు వెలిశాయి. ఇటు అధికారులు కానీ.. అటు ప్రజాప్రతినిధులు కానీ.. ప ట్టించుకున్న పాపాన పోలేదు. పచ్చని సంసారాలు పా డవుతున్నాయి. వేకువ జామునే బెల్టుషాపులు తెరిచి ఉంటున్నాయి. ఈ గ్రామంలో ప్రతి కిరాణా షాపు బెల్టుషాపుగా మారింది. యువకులు తాడుగుకు బానిస అవుతున్నా రు. ఉదయం లేవగానే చాయ్ తాగుతారో లేదో తెలియదు కానీ.. మద్యం మాత్రం తాగకుండా ఉండలేక పోతున్నారని, పనిచేసిన డబ్బులు మొత్తం తాగుడుకు ఖర్చు పెడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్టు షాపులు తొలగించాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

**- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**

మహబూబాబాద్ ఫిబ్రవరి 25(ప్రభాత గమనం): గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలనీ, జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు.బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..జ్ఞాన సంపదకు విజ్ఞాన కేంద్రాలుగా, భవితకు బంగారు బాట వేసే నిధి గ్రంథాలయాలు మాత్రమేనని తెలిపారు. విజ్ఞాన భాండాగారాలుగా పేరొందిన గ్రంథాలయాలతో భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చు ,ఉన్నంత శిఖరాలు అధిరోహించ వచ్చు, ఉన్నంత లక్ష్యాలు సాధించవచ్చని తెలిపారు. కాబట్టి జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు వసూలు చేసిన గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు చెల్లించి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టీ శ్రీలత,జిల్లా పౌర సంబంధాల అధికారి రాజేంద్రప్రసాద్,తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్,డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, రెవిన్యూ ఆఫీసర్ రఘు,జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, కేసముద్రం మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ ఆకుల కిషోర్,డిపిఓ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ విక్రమ్,రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



**సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**

# మొక్కజొన్న పంటకు గాలివాన దెబ్బ



కేసముద్రం ఫిబ్రవరి 25(ప్రభాత గమనం): కేసముద్రం మండలం పెద్దమోరి తండాలో సుమారు 30 ఎకరాలలో మొక్కజొన్న పంటను రైతులు సాగుచేశారు. అయితే బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంటంత నేలకొరిగింది. ఏపుగా పెరగడంతో పాటు మంచి దిగుబడి వచ్చే సమయంలో పంట నెలకొరిగి నష్టం వాటి ల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం పది రోజులలో కోత కోయాల్సి ఉందని, పంట పూర్తిగా నేలకొరగడంతో పెట్టిన పెట్టుబడి చేతికి రాదన్నారు. సంబంధిత శాఖ అధికారులు పంటను పరిశీలించి, ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందించాలని వారు కోరారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ అల్లం రమకు సన్మానం

కేసముద్రం ఫిబ్రవరి 25(ప్రభాత గమనం): ఇటీవలే కేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైనా డా.అల్లం రమను నారాయణపురం గ్రామ వార్డు సభ్యురాలు తాడూరి కవిత ఉమేష్ దంపతులు బుధవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.





# చొప్పరి వెంకటయ్య మరణం బాధాకరం

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి**

కేసముద్రం ఫిబ్రవరి 25(ప్రభాత గమనం) : కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామానికి సిపిఐ సీనియర్ నాయకులు,అమరజీవి ధరన్న అనుచరుడు చొప్పరి వెంకటయ్య అకాల మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి అన్నారు.బుధవారం కోరుకొండ పల్లిలో చొప్పరి వెంకటయ్య పార్థివ దేహానికి ఎర్ర జెండా కప్పి,పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ..అమరజీవి ధరన్న అనుచరులలో ఒకరు చొప్పరి వెంకటయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకర మన్నారు.వారు పార్టీకి చేసిన సేవలు మరవలేనివని కొనియాడారు.స్థానిక భూస్వాములకు వ్యతిరేకంగా ఆనాడు అమరజీవి ధరన్న నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి,వెట్టిచాకిరి విముక్తి కై అలుపెరుగని పోరాటాలు నిర్వహించడంతో పాటు, సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేశారని, రైతుల పోరాటాలలో పాల్గొన్న గొప్ప నాయకుడు చొప్పరి వెంకటయ్య అని అయన పేర్కొన్నారు. చొప్పరి శేఖర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వెంకటయ్య అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నియోజకవర్గం కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ విజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, కట్లోజుపాండు రంగాచారి,వరిపల్లి వెంకన్న, వీరవెల్లి రవి, నర్ర శ్రావణ్, మేక వీరన్న, విజయ్, సాయి పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి నాగేశ్వరరావు పరామర్శ

కేసముద్రం ఫిబ్రవరి 25(ప్రభాత గమనం): కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన అంబాల యాకలక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బుధవారం నాడు యాకలక్ష్మి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరావు పరామర్శించారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.బాధిత కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటికన్నె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజుల పాటి మల్లయ్య,కౌన్సిలర్ తరాల వీరేష్ యాదవ్,ముదిగిరి సాంబయ్య,రఫీ,పోకల శ్రీనివాస్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి పేరు మార్పుతో ఇక్కట్లు

- కలెక్టర్, తహసీల్దార్ కి అర్జీలు
- జనన ధ్రువీకరణ పత్రంలో ఒకలా.. ఆధార్ లో మరోలా..
- పేరు మార్పునకు సాంకేతిక సమస్యలు
- పరిష్కరించాలని కోరుతున్న చిన్నారి తల్లిదండ్రులు



OFFICE OF THE DISTRICT / ADDITIONAL DISTRICT MAGISTRATE / EXECUTIVE MAGISTRATE (M.R.O.)

With reference to the application of Sri/Smt./Kum. Kondabathula (Anjaneyulu) Akshitha

Son/Daughter/Wife of Kondabathula Anjaneyulu

He/She is informed that on the basis of information available

He/She/Kum Kondabathula Akshitha

Son/Daughter/Wife of Kondabathula Anjaneyulu

Native of Penugonda village

Village/Taluk/District Mahabubabad

Qualifies for recognition as a citizen of India. This communication has been issued to him/ her as so to him/ her to change his/ her name, and therefore it has no legal validity whatsoever.

Place: Penugonda

Date: 20-01-2026

District / Additional / District Executive Magistrate With Stamp

To

Sri/ Smt./ Kum

Issuing Office Roundseal

మహబూబాబాద్ ఫిబ్రవరి 25(ప్రభాత గమనం): తల్లిదండ్రులు సహజంగా ఇష్టమైన పేరు వారి పిల్లలకి పెట్టుకుంటారు. అమ్మకి ఒక పేరు, నాన్నకి ఒక పేరుతో ఇంట్లో చిన్నపిల్లలని పిలువడం తరచూ చూస్తాం. ఈ క్రమంలో ఆ చిన్నారుల పేర్లు ధ్రువపత్రాల్లో నమోదు చేసేటప్పుడు తల్లికి తెలియకుండా తండ్రి, తండ్రికి తెలియకుండా తల్లీ నమోదు చేయిస్తారు. ఈ తప్పిదంతో భవిష్యత్తులో ఆ చిన్నారులకి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి . గతంలో ఈ పేర్ల మార్పును విద్యాకేంద్రంలోనే సరిచేసుకునే అవకాశం ఉండేది కానీ ఇప్పుడు ఆధార్ వచ్చాక పేర్ల మార్పు అంటే కష్టంగా మారిన పరిస్థితి. ఇలాంటి ఘటన కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో చోటుచేసుకుంది. తల్లిదండ్రులు తెలిసితెలియక చేసిన తప్పిదం ఇప్పుడు విద్యార్థికి ఇక్కట్లు ఎదురవుతున్నాయి. పెనుగొండ గ్రామానికి చెందిన కొండబత్తుల ఆంజనేయులు అనే వ్యక్తి కూతురు ప్రవస్తి తన జనన ధ్రువపత్రంలో ఒకలా, ఆధార్ కార్డులో ఒకలా ఉండటంతో విద్యా సంబంధిత ధ్రువ పత్రాలు జారీ చేయడంలో విద్యా కేంద్రాల నుండి సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఆంజనేయులు గుజరాత్ లోని సూరత్ లో జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో చిన్నారి ప్రవస్తి సూరత్ లోనే విద్యాభ్యాసం కొనసాగిస్తుంది. ప్రస్తుతం 8వ తరగతి చదువుతుంది. అయితే సొంత గ్రామమైన పెనుగొండలో ఆధార్ కార్డు దిగిన సందర్భంలో జననధ్రువపత్రంలో నమోదు అయిన పేరును గుర్తుంచుకోక సాధారణంగా ఇంట్లో పిలుచుకునే అక్షిత అనే పేరును నమోదు చేసుకున్నారు. ప్రవస్తి అని నమోదు అవ్వాల్సిన పేరు అక్షితగా నమోదు కావడంతో.. అప్పటి నుండి పేరు మార్పు కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఈ సందర్భంలో... ఆధార్ పేరు మార్పుకు జిల్లా కలెక్టర్, కేసముద్రం తహసీల్దార్ కి అర్జీ చేసుకున్నారు. అయినా తన పేరు మార్పు జరగ లేదు. విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పై చదువులకి ఇబ్బందులు ఏర్పడకుండా ఉండేందుకు రెవెన్యూ అధికారులు, మండల జిల్లా స్థాయి అధికారులు దృష్టి సారించి పేరు సవరణకి మార్పు చేర్పులకి అనుమతి ఇవ్వాలని విద్యార్థి ప్రవస్తి తల్లిదండ్రులు కోరుతున్నారు. జనన ధ్రువపత్రంలో ఉన్న విధంగా ఆధార్ లో ఎంట్రీ కావాలని అధికారులకి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కౌన్సిలర్ శరత్ యాదవ్ కు సన్మానం

కేసముద్రం ఫిబ్రవరి 25(ప్రభాత గమనం): ఇటీవలే మున్సిపాలిటీ ఆరవ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన పాయిరాల శరత్ యాదవ్ ను బుల్లితెర నటుడు జబర్దస్త్ రాజమౌళి బుధవారం నాడు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శరత్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు.ఈ కార్యక్రమంలో దండు శ్రీనివాస్, కొనకటి మహేందర్ రెడ్డి, పులిపాక పవన్, తరాల విజయ్, జన్ను చంటి, సామ శ్రీనివాస్ రెడ్డి, మేకల ఏడుకొండలు, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాధ్యమాలతో ఏ వర్గాన్నీ దూషించొద్దు

**- అది రాజ్యాంగ విరుద్ధం: సుప్రీంకోర్టు**

ప్రభాత గమనం, న్యూఢిల్లీ: కళలు, సినిమాలు, ప్రసంగాలు, మీమ్స్ వంటి మాధ్యమాలను ఉపయోగించి ఏ సమాజాన్ని అయినా అవమానించడం రాజ్యాంగ విరుద్ధమని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతం, భాష, కులం, ప్రాంతం ఆధారంగా ఏ వర్గాన్ని దూషించినా అది రాజ్యాంగానికి వ్యతిరేకమే అవుతుందని స్పష్టం చేసింది. ఓటీటీలో విడుదలయ్యేందుకు సిద్ధమైన 'ఘూస్‌ఖోర్ పండాట్' అనే సినిమా పేరుపై అభ్యంతరాలు తెలుపుతూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ భుయాన్‌ల ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగ పీఠికలో ఉన్న సోదరభావం భావన ఎంతో ముఖ్యమని, ప్రతి పౌరుడు మతం, భాష, ప్రాంతం తేడాలు దాటి పరస్పరం గౌరవించుకోవాలని సూచించారు. ముఖ్యంగా సోదర భావాన్ని కాపాడాల్సిన బాధ్యత రాజ్యాంగ పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులకు ఎక్కువగా ఉంటుందని, ఎందుకంటే వారు రాజ్యాంగాన్ని కాపాడతామని ప్రమాణం చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రతీ వ్యక్తికి భావ ప్రకటన హక్కు ఇచ్చినప్పటికీ అది ఇతర వర్గాలను అవమానించేందుకు ఉపయోగించకూడదని స్పష్టం చేసింది.



# 'ఉపాధి' పనులను పరిశీలించిన కేంద్ర బృందం

- గ్రామాల్లో నర్సరీల సందర్శన
- ఉపాధి కూలీలతో సమావేశం
- అందుతున్న వేతనాలపై ఆరా?

కేసముద్రం ఫిబ్రవరి 25(ప్రభాత గమనం): ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇంటికన్నె, బిచ్చనాయక్ తండా గ్రామ పంచాయతీలను పరిశీలించి, పంచాయతీరాజ్ శాఖ నుంచి నిర్మించిన సిసి రోడ్లు, స్మశాన వాటికలు, మరుగుదొడ్లను పరిశీలించారు. అదేవిధంగా అటవీ కేంద్రంలో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన నర్సరీలను సందర్శించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో సమావేశమై వారికి అందుతున్న వేతనాల గురించి అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఏప్రిల్ నుంచి ఉపాధి హామీ పథకం విబిజీ రాంజీగా మారుతుందని ఎక్కువ ఉపాధి పొందాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీవాత్సవ పారస్ శర్మ, అమిత్ కుమార్, మధుసూదన్, రఘువీర్, మధుసూదన్ రాజు, క్రాంతి, యాకాంబ్రం,సర్పంచ్ రవి నాయక్ పాల్గొన్నారు.



# జైపాల్ రెడ్డికి అగ్రికల్చర్ ఫెల్లో ఫార్మర్ అవార్డు

- దేశ వ్యాప్తంగా ఏడుగురు రైతులను ఎంపిక చేసిన భారత ప్రభుత్వం
- జాతీయ వ్యవశాఖ ఎంపిక చేసిన అవార్డులలో జిల్లా వాసి జైపాల్ రెడ్డికి అవకాశం

కేసముద్రం ఫిబ్రవరి 25(ప్రభాత గమనం) :కేసముద్రం మండలం తాల్లపూసపల్లి గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి ప్రతిష్టాత్మక ఫెల్లో ఫార్మర్ అవార్డుకు ఎంపికై ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, అగ్రికల్చర్ సెక్రెటరీ చతుర్వేది, ఐకార్ డైరెక్టర్ జాట్ ఐఏఆర్ఐ డైరెకర్ శ్రీనివాస్ ల చేతుల మీదుగా ఫెల్లో ఫార్మర్ అవార్డు అందుకున్నారు. ప్రకృతి వ్యవసాయం పైన అయన రైతులకు చేస్తున్న అవగాహన చైతన్య సదస్సుల పట్ల అభినందనలు తెలుపుతూ ఈ అవార్డుకు ఎంపిక చేశారు. జైపాల్ రెడ్డికి అవార్డు రావడం పట్ల కేసముద్రం మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

PRABHATA GAMANAM ప్రభాత గమనం తెలుగు దినపత్రిక



# తొలి రోజే గందరగోళం

## మొరాయించిన ఈ-నామ్ 2.0 సర్వర్లు

- రాష్ట్రవ్యాప్తంగా నిలిచిన మిర్చి కొనుగోళ్లు
- రైతు నమోదు ప్రక్రియ కఠినతరంతో అన్నదాతల్లో అయోమయం
- గేట్ ఎంట్రీ కోసం గంటల తరబడి క్యూలైన్లో..
- ఆగ్రహంతో ఊగిపోయిన మిర్చి రైతులు
- కేసముద్రం మార్కెట్ లో మాన్యువల్ విధానానికి మళ్లింపు

**ప్రభాత గమనం, కేసముద్రం:**

సాంకేతిక సంస్కరణల పేరుతో అమల్లోకి తీసుకొచ్చిన ఈ-నామ్ 2.0 వెర్షన్ తొలి రోజే తీవ్ర సమస్యలు సృష్టించింది. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుంచి అమలు ప్రారంభించిన ఈ కొత్త సాఫ్ట్ వేర్ సర్వర్లు ఉదయం నుంచే మొరాయించడంతో అనేక వ్యవసాయ మార్కెట్లలో కొనుగోళ్లు పూర్తిగా స్తంభించిపోయాయి. ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏనుమాముల మార్కెట్, మహబూబాబాద్, కేసముద్రం, జనగాం మార్కెట్లల్లో మిర్చి కొనుగోళ్లు నిలిచిపోయాయి. వేల క్వింటాళ్ల మిర్చితో వచ్చిన రైతులు గేట్ ఎంట్రీ కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సి వచ్చింది.

### కఠిన నిబంధనలతో అయోమయం

ఈ-నామ్ 2.0లో రైతు నమోదు ప్రక్రియను మరింత కఠినంగా మార్చారు. రైతు పుట్టిన తేదీ, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్, గ్రామ పిన్ కోడ్ వంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది రైతులకు తమ ఖచ్చితమైన పుట్టిన తేదీ తెలియకపోవడం, ఆధార్ కార్డులు వెంట తీసుకురాకపోవడం వల్ల నమోదు ప్రక్రియ నిలిచిపోయింది. కొంతమంది వివరాలు ఇచ్చినా సాంకేతిక లోపాల కారణంగా సిస్టమ్ వాటిని స్వీకరించలేదు. సర్వర్లు పదేపదే డౌన్ కావడంతో మధ్యాహ్నం రెండు గంటల వరకు కూడా ఈ-టెండర్లు వేయడం సాధ్యంకాలేదు. దీంతో మార్కెట్ యార్డుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

### గత్యంతరం లేక మాన్యువల్ విధానం

సమస్యలు తలెత్తడంతో కేసముద్రం మార్కెట్‌లో అధికారులు మాన్యువల్ విధానంలో కొనుగోళ్లు ప్రారంభించారు. ఏనుమాముల మార్కెట్లో పాత ఈ-నామ్ 1.0 వెర్షన్‌ను ఉపయోగించి లావాదేవీలు జరిపారు.

### రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి

తెలంగాణలోని దాదాపు 47 ఈ-నామ్ మార్కెట్లలో ఇదే సమస్యలు ఎదురయ్యాయి. ఇతర రాష్ట్రాల్లో కూడా 2.0 వెర్షన్ ఇబ్బందులు కలిగిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. డిజిటలైజేషన్ పేరుతో క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా మార్పులు చేయడం సరికాదని రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి.

### రైతుల ఆగ్రహం..

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి గంటల తరబడి వేచి ఉండటం నరకప్రాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగిన ఘటనలు చోటుచేసుకున్నాయి. సర్వర్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కొత్త విధానంపై ముందుగా అవగాహన కల్పించిన తర్వాతే పూర్తిస్థాయిలో అమలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. లేదంటే మార్కెట్లలో ఇలాంటి గందరగోళ పరిస్థితులు పునరావృతమవుతాయని హెచ్చరిస్తున్నారు.

---

# రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

- మొదట 60 తహసీల్దారు కార్యాలయాలు..
- ఐదు ఆర్డీవో భవనాల నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






**ప్రభాత గమనం, హైదరాబాద్ :**

రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. మొదటి దశలో 60 తహసీల్దార్ కార్యాలయాలు, ఐదు ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక భవనాలు నిర్మిస్తారు. రెండో విడతలో శిథిలావస్థకు చేరిన 170 కార్యాలయాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తారు. అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేలా డిజైన్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఈ నమూనాలను త్వరలోనే ఖరారు చేయనున్నారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని మంత్రి విమర్శించారు. దీనివల్ల అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేసినట్లు చెప్పారు. కలెక్టరేట్లను ప్రజలకు దూరంగా నిర్మించి గత పాలకులు నిర్వహణను గాలికి వదిలేశారని మండిపడ్డారు. రిజిస్ట్రేషన్ల శాఖలో కూడా అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ పరిసర జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి కొత్త భవనాలు నిర్మిస్తున్నారు. గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. మరికొద్ది నెలల్లో ఈ భవనం ప్రారంభానికి సిద్ధమవుతుందని మంత్రి వివరించారు. రెవెన్యూ వ్యవస్థను ఆధునీకరించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

---

# అన్నయ్యా.. లొంగిపో..

- మావోయిస్ట్ అగ్రనేత గణపతికి సోదరుడు రామచంద్రరావు విజ్ఞప్తి
- జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపు
- ఆయనపై ఉన్న కేసులన్నీ ఎత్తివేయాలని ప్రభుత్వానికి వేడుకోలు

**ప్రభాత గమనం, హైదరాబాద్ :**



దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో.. ఒకవైపు అడవుల్లో ఏరివేత ఆపరేషన్లు కొనసాగుతుండగా.. మరోవైపు.. మావోయిస్ట్ అగ్రనేతలు లొంగిపోయే కార్యక్రమాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే చాలా మంది నక్సల్స్ నేలకొరిగారు. చాలా మంది పోలీసుల ముందు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసిపోయారు. మంగళవారం రోజున కీలక నేతలైన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, నర్సింహా రెడ్డి అలియాస్ గంగన్న, బడే చొక్కారావు అలియాస్ సాగర్‌లతోపాటు దాదాపు 20 మంది మావోయిస్టులు ఒకేసారి తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్ట్ అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతిపై అందరి దృష్టి పడింది.

### గణపతి ఆచూకీపై సర్వత్రా చర్చ

మార్చి 31వ తేదీ నాటికి మావోయిస్ట్ రహిత దేశంగా భారత్‌ను మార్చాలన్న ఆకాంక్షతో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆపరేషన్ కగార్ తుది దశకు చేరిన వేళ.. మావోయిస్టు పార్టీ టాప్ నేతలు అంతా ఒక్కొక్కరు వరుసగా పోలీసుల ముందు లొంగిపోతున్నారు. ఈ క్రమంలోనే మావోయిస్ట్ పార్టీ టాప్ లీడర్ ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి ఆచూకీపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే గణపతి సోదరుడు రామచంద్ర రావు మీడియా ద్వారా తన అన్న గణపతికి కీలక వినతి చేసుకున్నారు. తక్షణమే పోలీసుల ఎదుట లొంగిపోవాలని గణపతికి సూచించారు. గణపతి జనంలోకి రావడం కోసం తమ కుటుంబ సభ్యులతో పాటు తమ గ్రామం మొత్తం ఎదురుచూస్తోందని రామచంద్ర రావు పేర్కొన్నారు. గణపతితో కలిసి మావోయిస్ట్ పార్టీ ఉద్యమం కోసం పనిచేసిన చాలా మంది నేతలు ఇప్పటికే పోలీసుల ముందు లొంగిపోయారని గుర్తు చేశారు. గణపతిపై దేశంలోని 12 రాష్ట్రాల్లో చాలా కేసులు ఉన్నాయని వెల్లడించారు. స్వయంగా గణపతి వచ్చి పోలీసుల ముందు లొంగిపోతే.. ఆయనపై ఉన్న కేసులు మొత్తాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎత్తివేయాలని ఈ సందర్భంగా రామచంద్ర రావు వేడుకున్నారు. 2018లో వయసు మీద పడటం, అనారోగ్యం కారణంగా మావోయిస్ట్ పార్టీ సారథ్యాన్ని గణపతి.. నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్‌కు అప్పగించారు. ఆ తర్వాత దండకారణ్యానికే పరిమితమైన ఆయన.. ఛత్తీస్‌గఢ్ అబూజ్‌మడ్ అడవుల్లోనే ఉంటూ పార్టీ కార్యకలాపాలు చూసుకునేవారు. 2024 జులై 13వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అబూజ్‌మడ్ అడవుల్లో నిర్వహించిన సమావేశంలో గణపతి పాల్గొన్నట్లు ఎన్ఐఏకి కచ్చితమైన సమాచారం వచ్చింది. కానీ ఆ తర్వాత నుంచి ఆయన జాడ కనిపించలేదు. అయితే జార్ఖండ్, బిహార్, పశ్చిమ బెంగాల్ మీదుగా గణపతి నేపాల్‌కు వెళ్లారని.. అక్కడి నుంచి ఫిలిప్పీన్స్‌కు వెళ్లి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.